మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# అను నేను..

- ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలు..
- జూపల్లి కృష్ణారావుకు ఎక్సైజ్ శాఖ..



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎమ్మెల్యేలు
యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, గవినోళ్ల మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా 2అలంపూర్, గద్వాల బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. అయితే శనివారం అసెంబ్లీ తొలిరోజు శాసన సభలో ప్రమాణ స్వీకారం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, గవినోళ్ల మధుసూదన్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులకు శాఖలు కేటాయించారు. ఉమ్మడి పాలమూరు నుంచి తొలి విడుతలో జూపల్లి కృష్ణారావుకు ఎక్సైజ్ శాఖను కేటాయించారు. గతంలో మహబూబ్‌నగర్ నియోజవకవర్గం నుంచి గెలుపొందిన శ్రీనివాస్‌గౌడ్‌కుఎక్సైజ్ శాఖకు కేటాయించగా రేవంత్‌రెడ్డి కొత్త మంత్రి వర్గంలోనూ పాలమూరు జిల్లాకే ఎక్సైజ్ శాఖను కేటాయించడం గమనార్హం.

## మక్తల్ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం



**మక్తల్, డిసెంబరు09 ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం అసెం బ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత మూడోసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన వాకిటి శ్రీహరి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం మక్తల్‌లో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, యువకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం



**కల్వకుర్తి, డిసెంబర్ 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం 83 స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం అసెంబ్లీ సమావేశ మంది రంలో కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే నివాసంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నివాసంలో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోని యాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మొదటి అసెంబ్లీ సమావేశం నిర్వహించడంతో ఆమె జన్మదినానికి బహుమతి అందించినట్లుగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## అలంపూర్ ఎమ్మెల్యేగా విజయుడు ప్రమాణ స్వీకారం



**ఇటిక్యాల, డిసెంబరు 09 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మూడవ నూతన శాసనసభ సమావేశాలలో భాగంగా శనివారం మొదటిరోజు తెలంగాణ అసెంబ్లీలో అలంపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి భారీ మెజార్టీతో గెలిచిన నూతన ఎమ్మెల్యే విజయుడు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దిన్ ఓవైసి అధ్యక్షతన ప్రమాణస్వీకారం నిర్వహిం చారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి అమరవీరుల స్తూపం వద్ద నివాళుల ర్పించారు. అంతేకాక తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ శాసనసభ పక్ష నాయకుని ఎన్నుకునే సమావేశానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ భవన్‌లోని ప్రొ॥జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## తండ్రి కల నేరవేర్చిన తనయుడు



నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని అభినందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 09 ప్రభాతవార్త:** ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో అసెంబ్లీ బరిలో 5 సార్లు నిలిచి ఓడిపోయిన ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి కలను తన తనయుడు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి మొదటి ప్రయత్నంలోనే సాధించి తండ్రి కల నేరవేర్చిన తనయుడిగా నిలిచిపోయారు. నాగర్‌కర్నూల్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన కూచకుళ్ల రాజేష్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డిపై గెలుపొంది తన తండ్రి ఆశయాలకు జీవం పోశారు. శనివారం అసెంబ్లీలో రాజేష్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సీఎం రేవం త్‌రెడ్డి ఎమ్మెల్యే రాజేష రెడ్డిని అభినందించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజేష్‌రెడ్డిని నియోజకవర్గ ప్రజలు తండ్రి కల నేరవేర్చిన తనయుడిగా అభినందనలు తెలుపుతున్నారు.

## మహాలక్ష్మి పథకం లాంఛనంగా ప్రారంభం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు9 ప్రభాతవార్త:** మక్తల్ ఆర్టీసి బస్టాండ్‌లో ఉచితంగా మహిళలు బస్సులో ప్రయాణించే పథకాన్ని శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్‌కుమార్ గుప్త ప్రారంభించారు. మక్తల్ నుండి భగవాన్‌పల్లి గ్రామానికి మహిళలను బస్సులో కూర్చోబెట్టి ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క మహిళకు తెలంగాణలో ఎక్కడి నుండి ఎక్కడికైనా మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా బస్సులో ప్రయాణించవచ్చని నారాయణపేట డిపో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ రామలక్ష్మమ్మ, కంట్రోలర్ ప్రభాకర్ అన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాయప్ప, రహీంపటేల్, గొల్లపల్లి నారాయణ, మందుల నరెందర్, ఆర్టీసి బస్సును పూలతో అలంకరించి సోనియాగాంధి చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తారని, వయస్సుతో భేదం లేకుండా ప్రతి ఒక్కమహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి పది లక్షల ఆరోగ్యశ్రీ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



ఉచితబస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



జెండా ఊపి మహిళలకు ఉచిత బస్సుప్రయాణాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

# ఉచిత బస్సు ప్రయాణం షురూ..

- మహబూబ్‌నగర్ జనరల్ దవాఖాన నుంచి ప్రారంభం
- జెండా ఊపి శ్రీకారం చుట్టిన కలెక్టర్ జి. రవినాయక్
- మహబూబ్‌నగర్ జిల్లాలో 70 పల్లె వెలుగు బస్సులు, 36 ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లలో ఉచిత ప్రయాణం



మహిళలకు ఉచిత బస్సు టికెట్‌ను అందజేస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 09 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకగా అమలు చేయతలపెట్టిన 6 గ్యారంటీలలో ఒకటైన మహాలక్ష్మి, చేయూత పథకాల కింద మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ జి రవినాయక్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద వీటిని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం నుండి జిల్లాలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు, పాఠశాల, కళాశాల విద్యార్థినిలు అదేవిధంగా పనిచేసే మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా తెలంగాణ ఆర్టీసి బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. మహిళలకు ఇది అవకాశమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 70 వెలుగు బస్సులు, 36 ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లలో ఉచితంగా మహిళలు ప్రయాణించవచ్చన్నారు. మహాలక్ష్మి పథకం కార్యక్రమం కింద మహిళలు ఏదైనా గుర్తింపు కార్డును చూపించి ఆర్టీసి బస్సులలో ఎక్కడినుండి ఎక్కడికైనా ప్రయాణంచేయవచ్చని, ముఖ్యంగా పల్లె వెలుగు, మెట్రో సర్వీసులు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, ముందుగా రిజర్వేషన్ చేసుకున్న బస్సులలో తప్ప అన్నింటిలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆయన కోరారు. రెవెన్యూఅదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కృష్ణ, డిప్యూటి డిఎంహెచ్‌ఎ డా. భాస్కర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జీవన్, ఆర్టీసి ఆర్ఎం శ్రీదేవి, డిపో మేనేజర్ సుజాత, ఆర్టీఓ దుర్గ ప్రమీల, ఎంవిఐ నరేష్, ఆరోగ్యశ్రీ సేవల కో ఆర్డినేటర్ స్వప్న, పలువురు ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఉచిత ప్రయాణం టికెట్లను చూయిస్తున్న మహిళలు

# మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

- రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి
- పేద ప్రజల వైద్యానికి నూతన ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీల్లో భాగంగా శనివారం రెండు గ్యారెంటీలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డిలు తెలిపారు. శనివారం మధ్యాహ్నం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ మహిళా ప్రజా ప్రతినిధులు, వైద్యులు, అధికారుల సమక్షంలో రాజీవ్ ఆరోగ్యశ్రీలో రూ.10లక్షల వైద్య ఖర్చుల చేయూతను ప్రారంభించడంతో పాటు నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లో రిబ్బన్ కట్ చేసి మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇకపై రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి ఈ పథకం ద్వారా వీలు కలుగుతుందని, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్యానల్ ఉన్న ఆసుపత్రుల్లో నిరుపేదలకు రూ.10లక్షల వరకు కార్పొరేషన్ వైద్య సహాయం అందనుందన్నారు. ఈ బృహత్కర కార్యక్రమంలో తాను భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. శాసనమండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నేడు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పేద వైద్య సహాయానికి పెంచుతూ పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసీ బస్సుల్లో నేటి నుంచి లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పోస్టర్లను ఆవిష్కరిస్తూ పథకాన్ని ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలతో కలిసి ప్రయాణించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, ఆర్టీసీ ఆర్ఎంఓ శ్యామల, డిపో మేనేజర్ దేవరాజ్, ఆర్టీఓ ఎర్రి స్వామి, తాడూర్, తెల్కపల్లి, పెద్దకొత్తపల్లి జెడ్పీటీసీలు రోహిణి, గౌరమ్మ, సుమిత్ర, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



ఆర్టీసీ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

# రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ సదుపాయం

### సద్వినియోగం చేసుకోవాలి
### చేయూత పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్ జి.రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా అమలు చేయతలపెట్టిన 6 గ్యారంటీలలో రెండు గ్యారంటీలైన మహాలక్ష్మి చేయూత పథకాల కింద మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయల కార్పోరేట్ వైద్య సదుపాయాలను శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద వీటిని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం నుండి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో రెండు గ్యారంటీలను శనివారం ప్రారంభించిందన్నారు. చేయూత కార్యక్రమం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీలో భాగంగా గతంలో సంవత్సరానికి కుటుంబానికి 5 లక్షల రూపాయలతో వైద్యం అందించడం జరిగిందని, ఇప్పుడు దానిని నూతన ప్రభుత్వం 10 లక్షల రూపాయలను పెంచడం జరిగిందని, గుర్తించిన అన్ని ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ రెండు పథకాలు మహిళలకు, ముఖ్యంగా పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.కృష్ణ, డిప్యూటి డిఎంహెచ్‌ఓ డా.భాస్కర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జీవన్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, డిపో మేనేజర్ సుజాత, ఆర్టీఓ దుర్గ ప్రమీల, ఎంవిఐ నరేష్, ఆరోగ్యశ్రీ సేవలకోఆర్డినేటర్ స్వప్న, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షల వైద్య సదుపాయం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జిల్లా వైద్యాధికారులు

# కొల్లాపూర్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా..

- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, డిసెంబరు 09 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు తన జీవితాంతం రుణపడి ఉంటానని ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలో కొనసాగుతానని కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర కేబినెట్‌లో మంత్రి పదవికి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటిసారి కొల్లాపూర్ నియోజకవర్గానికి విచ్చేసిన ఆయనకు ప్రజలు కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. నాగర్‌కర్నూల్ చౌరస్తా నుండి కొల్లాపూర్ పట్టణం వరకు అడుగడుగునా మేళ తాళాలతో, డప్పులతో, గజమాల వేసి ఘనస్వాగతం పలికారు. కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మంత్రి జూపల్లి మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు అలజడులు, కొట్లాటలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణం కల్పిస్తానని, తన జీవితాంతం కొల్లాపూర్ ప్రజలకు వినయ విధేయంగా రుణపడి ఉంటానని అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి శిరస్సు వంచి నమస్కరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన తీర్పుద్వారా తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెకు బహుమతిగా ఇచ్చామని అన్నారు. రాష్ట్ర మంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

## క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధికై రూ.50లక్షల చేయూత..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్09 ప్రభాతవార్త:** క్లాస్‌మెట్ 12వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 20 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రూ.15 లక్షలకుపైగా, 40 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు 25లక్షలకు పైగా, ముగ్గురు ఎంసీఎ, 5 మంది ఎంబీఎ, ముగ్గురు సీఎ విద్యార్థులకు రూ.5లక్షలు, ఇతర విద్యార్థులకు 1వ తరగతి నుంచి పీజీ వరకు తాత్కాలిక అవసరాలకై రూ.5లక్షలకు పైగా చేయూతనందించినట్లు తెలిపారు. ఇలా అన్ని రకాల విద్యార్థులకు 100 మందికి సుమారుగా రూ.50లక్షల ఆర్థిక సహ యం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. కోడేర్‌కు చెందిన అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థిని శ్రావణి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో హైదరాబాద్ ప్రతినిధి బాదం శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ ప్రధాన కార్యదర్శి సీ. రమణ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కందూరి లక్ష్మణస్వామి, ఉపాధ్యక్షులు కొదండ రాములు, టీ. శ్యాంసుందర్ పద్మావతి, స్టేట్ పీఆర్ఓ సరిత వెంకట్ రాజులు పాల్గొన్నారు.




ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్



జెండా ఊపి ఉచిత బస్సుసౌకర్యాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 09 ప్రభాతవార్త:** వయస్సుతో భేదం లేకుండా ప్రతి ఒక్క మహిళ ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం చేయవచ్చని జిల్లా పరిషత్ ఛైర్మన్ వనజమ్మ అన్నారు. శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో మొదటి పథకం మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇందులో మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తారని, వయస్సుతో భేదం లేకుండా ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ. 10లక్షలతో ఆరోగ్యశ్రీ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు తెలిపారు. నారాయణపేట డిపోలోని 87 బస్సులు పల్లెవెలుగు ఎక్స్‌ప్రెస్ బస్సులలో ప్రయాణించవచ్చని కలెక్టర్ తెలిపారు. అనంతరం మహాలక్ష్మి పథకం పోస్టర్‌ను విడుదల చేసి జెండా ఊపి ఉచిత ప్రయాణం ప్రారంభించారు. కలెక్టర్ మహిళలకు టికెట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, డిఎంహెచ్‌ఓ సౌభాగ్యలక్ష్మి, ఆర్ఎంఓ డా. పావని, ఆర్టీసి డిప్యూటి ఆర్ఎంకె. బాబునాయక్, డిఎం లక్ష్మిసుధా, అసిస్టెంట్ మేనేజర్ ఎం. అలివేలమ్మ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులలో 14 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 09 ప్రభాతవార్త:** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎండి ఇస్మాయిల్ తండ్రి ఎండి మహ్మద్ మద్దూరుకు చెందిన వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల్లో పిడిఎస్ రైస్ సేకరించి బొలేరో వాహనంలో కర్ణాటకకు తీసుకువెళుతున్న సమయంలో ఖాజీపూర్ శివారులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు 14 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా మద్దూరు ఎస్సై 2 శ్యాంసుందర్ మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్న ఇస్మాయిల్‌పై డిటి పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.




అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టుకున్న దృశ్యం



## ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించింది. శనివారం మధ్యాహ్నం 2 గం.లకు కోటకొండ గ్రామంలో మహబూబ్‌నగర్‌కు వెళ్లే బస్సులో మహిళలకు స్వీట్లు పంచుతూ ఘనంగా సోనియాగాంధి జన్మదినం సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకాన్ని కోటకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. అనంతరం మహిళల దగ్గర గుర్తింపు కార్డులు చూసి కండక్టర్లు మహిళా ప్రయాణీకులకు ఉచిత ప్రయాణానికి అనుమతించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు ఎడ్లరాజు, ప్రభంజన్‌రావు, లక్ష్మారెడ్డి, కె. నవీన్, బొల్లు రాములు, వి.నరేష్, మంగలి నరేష్, వి. రవి పాల్గొన్నారు.

### పులిమామిడి గ్రామస్తున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు9 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండలం పులిమామిడి గ్రామానికి చెందిన రాఘవేందర్‌గౌడ్ ను మొత్తం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి వారి బాగోగులు అడిగి తెలుసుకుని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

### 6 గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తాం
### -అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ



**అచ్చంపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** కొలువుదీరిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన 6 గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పేద ప్రజలకు అండగా ఉండి బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరంపాటు పడుతుందని ఆమెగుర్తు చేశారు. అచ్చంపేట నియోజకవర్గం వలస పాలకుల చేతిలో దౌర్భగ్యానికి గురైందని, నేటికాంగ్రెస్ ప్రభుత్వంలో వంశీకృష్ణ సారథ్యంలో అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి పరుస్తామని ఆమె అన్నారు. ఆమె వెంట కౌన్సిలర్ గౌరిశంకర్, సునితశ్రీనివాస్‌రెడ్డి, చిట్టెమ్మ, నూరిబేగం, శారదమ్మ, సుశీల, రఘురాం తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ మానవ హక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయమూర్తి మొహ్మద్ ఉమర్

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 09 ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం, అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మక్తల్ టౌన్ స్కాలర్స్ జూనియర్ కళాశాల, అంజనేని కళ్యాణ మండపంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సును జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి మొహ్మద్ ఉమర్ జరిపించారు. ఈ సందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్‌కు పూలమాలతో సత్కారం చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కులు అనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను ఉద్దేశించినవి. ప్రచారంలో పౌర, రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి ఏటా డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఓ అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని మానవ హక్కుల దినోత్సవాన్ని ఐరాస నిర్వహిస్తుంది. మానవ హక్కుల ప్రధాన లక్ష్యాలు జాతి, లింగ, కుల, మత, రాజకీయ ఇతర కారణాలతో వివక్ష లేని జీవనం గడపాలి. చిత్రహింసలు, క్రూరత్వం నుంచి బయటపడడం, వెట్టి చాకిరి, బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ పొందడం, నిర్బంధం లేని జీవన విధానం, స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు, సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు, బలవంతపు పనుల నుంచి విముక్తి లభించాలి. విద్యాహక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ, మానవ హక్కుల పరిరక్షణకు, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కొరకు నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా ఈ రోజును మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచమంతా పాటిస్తోంది. మానవ హక్కుల పట్ల నిర్లక్ష్యం, తిరస్కారాలు, క్రూరమైన దుష్కృత్యాలకు కారణమయ్యాయి. ఇవి మానవళి అంతరాత్మకు గాయం చేశాయి. భావ ప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాల విషయంలో స్వేచ్ఛ, భయం నుంచి, లేమి నుంచి విముక్తిని పొందే స్వేచ్ఛ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించుకోవడం ప్రజలందరి అత్యున్నత ఆకాంక్ష నిరంకుశత్వానికి అణిచివేతకు వ్యతిరేకంగా మనుషులు చిట్టచివరి మార్గంగా తిరుగుబాటును ఆశ్రయించకుండా ఉండాలంటే మానవ హక్కులకు చట్టబద్ధత పాలన రక్షించాలి. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. బానిసలుగా మారడం, బాలల హక్కుల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవాణాలు, ఆరోగ్యం, విద్యకు సంబంధించి అవగాహన కల్పించారు. ట్రాఫికింగ్, కమర్షియల్ లైంగిక దోపిడి బాధితులు, అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దత్తాత్రేయ, న్యాయవాదులు సురేంద్రచారి, సూర్యప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ నాగరాజు, సమాచార హక్కు రక్షణ సంస్థ అధ్యక్షుడు శివయ్య, ఓఎంఐఎస్ సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



హాజరైన న్యాయవాదులు,ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు

## దేవరకద్రలో హోరెత్తిన అయ్యప్పనామస్మరణ

• వైభవంగా అయ్యప్పస్వామి శోభాయాత్ర • ఘనంగా అయ్యప్పపడిపూజ • భక్తిపారవశ్యంతో పులకించిన అయ్యప్పభక్తులు

**దేవరకద్ర, డిసెంబరు09ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం అయ్యప్ప నామస్మరణతో మారుమోగిపోయింది. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దీంతో అయ్యప్పస్వాములతో పాటు పట్టణప్రజలు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. గురుస్వామి మనోహర్ అధ్వర్యంలో ఈ పూజ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. పట్టణప్రజలు కూడ అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాంప్రదాయరీతిలో జరిగిన ఈ కార్యక్రమంలో శాస్త్రోక్తంగా పలు పూజలు నిర్వహించారు. స్వామివారి ధర్మశాస్త్రను శోభాయమానంగా అలంకరించి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తేనె, పంచామృతాభిషేకం, నెయ్యి, పాలు, టెంకాయనీళ్ళు, పెరుగు, చక్కెరలతో అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో స్వామివారిని కొలిచారు. భక్తిపాటల మధ్య ఈ పవిత్ర తతంగాన్ని నిర్వహించారు. పూజ సందర్భంగా అయ్యప్పస్వామి విగ్రహాన్ని రకరకాల పూలతో సర్వాంగసుంధరంగా అలంరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్పస్వాములు పలుపూజలు నిర్వహించి తన్మయం చెందారు. పూజ అనంతరం అయ్యప్పస్వాములకు భిక్ష(అన్నదానం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములతో పాటు వివిద గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు, భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. దీంతో అయ్యప్పస్వాములతో ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం కిటకిట లాడింది. దేవరకద్రలో ఒక్కసారిగా పవిత్ర వాతావరణం నెలకొంది.

**వైభవంగా అయ్యప్పస్వామి శోభాయాత్ర:** దేవరకద్రలో శనివారం అయ్యప్పస్వామి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నుండి ప్రారంభమై స్వామివారి శోభాయాత్ర పట్టణపురవీధుల గూండా కొనసాగింది. శోభాయాత్ర వచ్చేమార్గంలో పట్టణ ప్రజలు నిండుకుండ నీళ్ళు చల్లి ఘనంగా స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చారు. ఈ యాత్రలో అడగడుగునా అయ్యప్పస్వాములపై పూలు చల్లి ఘనంగా స్వాగతం పలికారు. అయ్యప్పస్వామి చిత్రపటాన్ని భుజాలపై ఒకరి తరువాత ఒకరు ఎత్తుకొని అయ్యప్పస్వాములు శోభాయాత్రలో పాల్గొన్నారు. స్థానిక తీగలపల్లకట్ట, తెలుగువాడ, కురుమవాడ, పోస్టాఫీస్, కొత్తబస్టాండు, పాతబస్టాండు, పోచమ్మగుడిల మీదుగా అయ్యప్ప స్వామి భోభాయాత్ర ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి చేరుకొంది. ఈ యాత్రలో అయ్యప్పస్వాములు భక్తిగీతాలు అలపిస్తూ భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. దీంతో దేవరకద్రలో ఒక్కసారిగా పవిత్రవాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములతో పాటు వివిద గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు, భక్తులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.



దేవరకద్రలో అయ్యప్పస్వామి చిత్రపటాన్ని తీసుకెళ్తున్న భక్తులు



శోభాయాత్రలో అయ్యప్పస్వాములు



పడిపూజకు హాజరైన అయ్యప్పస్వాములు

## భూత్పూర్‌లో ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఘనస్వాగతం

**భూత్పూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టి ఎమ్మెల్యే హోదాలో తొలిసారి భూత్పూర్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)కు శనివారం భూత్పూర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. తెలంగాణ ఇచ్చిన యుపిఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకల్ని భూత్పూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే జీఎంఆర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఘనంగా నిర్వహించారు. సోనియా నిలువెత్తు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసలైన ప్రజా ప్రభుత్వం నడుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకంలో రెండింటిని(మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీని రు.5లక్షలనుంచి రు.10లక్షలకు పెంపు) సోనియా బర్త్‌డే కానుకగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఎక్కడినుంచైనా ఉచితంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. జీఎంఆర్ భూత్పూర్ చౌరస్తాకు చేరుకోగానే కార్యకర్తలు, నాయకులు ఒక్కసారిగా జీఎంఆర్‌ను చేరుకుని ఖజై సోనియమ్మా..జైజై రేవంత్‌రెడ్డి..జై జీఎంఆర్..అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదుశ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి లిక్కివిజయ్ కుమార్‌గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్, ఉపాద్యక్షుడు నర్సింహ్మారెడ్డితో పాటు నాయకులు మంగలి వెంకటనారాయణ, అబుబాకర్ సిద్ధిఖీ, సంజీవరెడ్డి, హరియానాయక్, లాలూనాయక్, లక్ష్మికాంత్‌రెడ్డి, అన్వర్‌పాష, మొంఇన్, జహంగీర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా తొలిసారి భూత్పూర్‌కు వచ్చిన జీఎంఆర్‌ను మండల జర్నలిస్టులు శాలువలు, పూలమాలలతో సత్కరించారు. సత్కరించినవారిలో బీవీ రావ్(సాక్షి), గొడుగు వెంకటయ్య(వార్త), అర్వ విజయ్‌కుమార్(ఆంధ్రప్రభ), జహంగీం(మాభూమి), మల్లేష్(జనంసత్తా) ఉన్నారు. ఎమ్మెల్యే జీఎంఆర్ ఇక్కడి నుంచి నేరుగా హైదరాబాద్‌కు వెళ్లి అసెంబ్లీ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.

### గుంతల మున్నయ్య మృతికి పలువురి సంతాపం

**భూత్పూర్, డిసెంబర్9, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గొవార్డుకు చెందిన గుంతల మున్నయ్య ఆనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెల్సుకున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మృతుని ఇంటికి వెళ్లి మున్నయ్య మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబానికి తన తీవ్ర సంతాపం ప్రకటించారు. తన వంతు సహాయంగా రు.5వేలు అందించారు. బీఆర్ఎస్ యువజన విభాగం మాజీ ఉపాధ్యక్షుడు గడ్డం ప్రేమ్‌కుమార్ సంతాపం తెల్పడంతో పాటు తన వంతు సహాయంగా రు.5వేల నగదు మృతుని కుటుంబీకులకు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు సత్తూర్ సురేష్‌గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం రాములుతో పాటు బీఆర్ఎస్ నాయకులు గడ్డం యాదయ్య, పులగుర్ల మల్లేష్, సత్తూర్ రాకేష్ గౌడ్, గడ్డం భీమస్వామి, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, గడ్డం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. గుంతల మున్నయ్య మృతి విషయాన్ని తెల్సుకుని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తీవ్ర సంతాపం తెల్పడంతో పాటు తన వంతు సహకారంగా రు.5వేలనగదును అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాగరాజు, వంశీధర్, వినయ్‌కుమార్, రాజరత్నం, ధన్‌రాజ్, యాదగిరి, ఖాదరయ్య, కృష్ణయ్య, భీమయ్య, అరవింద్, అఫ్రోస్, శంకర్, గడ్డం యాదయ్య, గడ్డం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్పస్వామి పూజలు



అయ్యప్పస్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

**వెల్దండ, డిసెంబర్ 09 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ స్వగృహంలో అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్నజంగయ్యయాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదం నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్రశ్రీను, రషీద్, మల్లేష్ ముదిరాజ్, రమేష్‌రెడ్డి, పురుషోత్తంచారి, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

### నేడు విజయోత్సవ ర్యాలీ

**అచ్చంపేట, డిసెంబర్9, ప్రభాతవార్త:** వలసవాదుల అహంకారుల పాలనకు చరమగీతం పాడి స్థానిక నాయకుడికి అచ్చంపేట ప్రజలు అత్యధిక మెజార్టీతో పట్టం కట్టారు. శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం తన స్వంత నియోజకవర్గానికి రానున్న సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ ర్యాలీని నిర్వహించనున్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి లింగాల చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ, మహిళలతో కోలాటాలు, బతుకమ్మ, కళాకారులచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### ఆర్థిక సహాయం అందజేత

**భూత్పూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వడ్ల సత్తయ్య కొన్నేళ్ల క్రితం మృతి చెందగా ఆయన భార్య అనారోగ్యం పాలైంది. విషయం తెల్సుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కటై తమ వంతు సహాయంగా వడ్ల లక్ష్మమ్మకు రు.10వేల100 అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తాటిపర్తి గ్రామ అధ్యక్షుడు మిట్ట పర్వతాలుతో పాటు నాయకులు వంగూరు లవయ్య, గుడుమల్ల బాలరాజు, గుడుమల్ల తురుపతయ్య, ఈటె అంజనేయులు, కుమ్మరి తిరుపతయ్య, శివకుమార్, వంగూర్ వెంకటేష్, తెలుగు సత్తయ్య, తెలుగు ఉపేందర్, టి శేఖర్, కె అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**అచ్చంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ స్ఫూర్తి ప్రధాత, తెలంగాణ ఆకలి చావులకు చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను అచ్చంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలను, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో హర్షం వ్యక్తం చేస్తూ సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం అచ్చంపేట పట్టణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రాజేందర్, శ్రీను, సతీష్, రఘురాం, గౌరిశంకర్, హరిశ్చంద్ర, తిరుపతి గౌడ్, ప్రకాష్, భగత్‌సింగ్ తదితరులు ఉన్నారు.

**వెల్దండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు పలువురు నేతలతో కలిసి చేపట్టి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమని, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.10లక్షల ఆరోగ్య భీమా, మహిళలకు ఉచిత ప్రయాణ హామీలను ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం అందడంతో సమన్యాయం చేకూరుతుందన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డికిఅభినందనలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్టవెంకటయ్యగౌడ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, నాయకులు హామీద్, శ్రీనివాస్‌యాదవ్, పుల్లయ్య, శంకర్‌నాయక్, కృష్ణ ముదిరాజ్, కాదూరాం, పోలేరాజు, రామస్వామి, గోపాల్‌నాయక్, నారాయణ నాయక్, గుద్దటి నారాయణ, పురుషోత్తంచారి, ఎర్ర శ్రీను, సమీర్ అహ్మెద్ షేక్, భరత్‌గౌడ్, రమేష్‌రెడ్డి, కిష్టాలు, లింగం, మల్లేష్ ముదిరాజ్ ఉన్నారు.

**దేవరకద్ర, డిసెంబరు9 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం అచలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాతబస్టాండు వద్ద ఆ పార్టీ నాయకులు కేక్‌కట్‌చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఆసుపత్రిలో రోగులకుపండ్లను పంచి పెట్టారు. పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. పార్టీనాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక కొత్త బస్టాండు వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడ సోనియాగాంధీ జయంతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేస్తున్న దృశ్యం



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కౌకుంట్లలో :** కౌకుంట్ల మండల కేంద్రంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కేక్‌కట్‌చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి, డిసెంబర్ 09 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే నివాసంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా హైదరాబాదలోని ఎమ్మెల్యే కసిరెడ్డి నివాసంలో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్‌మొదటి అసెంబ్లీ సమావేశం నిర్వహించడంతో ఆమె జన్మదినానికి బహుమతి అందించినట్లుగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.


**భూత్పూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సోంతూరు మండలంలోని మద్దిగట్లలో శనివారం కాంగ్రెస్ అధినేత్రి, యుపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ 78వ జన్మదినం సంరద్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మద్దిగట్లలో సోనియా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియా చిత్రపట్టానికి పాలాభిషేకం నిర్వహించారు. తమ అధినేత్రి సోనియా బర్త్‌డే సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మికాంత్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ, డిసెంబరు9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్ కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో శనివారం ఏఐసిసి అగ్రనాయకురాలు సోనియాగాంధి 77వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియాగాంధి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచి జన్మదిన వేడుకలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వేముల జగన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్‌కుమార్, మండల మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ్, జి. మనోజ్‌కుమార్, ఎం. రామస్వామి, పిట్ల శేఖర్, బండి నాగరాజు, ఎం.శ్రీనివాసులు, విక్రంతేజ్‌గౌడ్, మందిపల్లి సత్యం, గులాం దస్తగిరి, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

**మూసాపేట, డిసెంబరు9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంకలమద్ది గ్రామంలో ఘనంగా సోనియాగాంధి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సోనియాగాంధి 77వ జన్మదినాన్ని పురస్కరించుకుని సంకలమద్ది స్టేజ్ 44వ జాతీయ రహదారి అంబేద్కర్ విగ్రహం దగ్గర కేక్ కట్‌చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంకలమద్ది గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గొల్లరత్నయ్య, టీచర్‌నారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్య క్షుడు ఎండి జుబేర్, ఎండి గౌస్‌పాషా, గడ్డల రాములు, అప్పటి మన్నెంకొండ, సురెందర్, నరహరి, బోయతిరుపతి, నరసింహ, దమిడబాలి, బాలరాజు, పిట్టల శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.


**మూసాపేట, డిసెంబరు9 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం అంగరంగ వైభవంగా సోనియాగాంధి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సోనియాగాంధి 77వ జన్మదినాన్ని పురస్కరించుకుని మూసాపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, మాజీఎంపిపి బగ్గి కృష్ణయ్య, వేముల ఎంపిటిసి యాట సత్యనారాయణ, కొమ్మిరెడ్డిపల్లి, సంకలమద్ది గ్రామాల ఎంపిటిసి సంతోష, ఉపసర్పంచ్‌లు తాజొద్దిన్, ఖాదర్, మండల నాయకులు ఎస్.తిరుపతయ్యగౌడ్, బండ రాజేందర్‌రెడ్డి, లక్ష్మాకాంత్‌రెడ్డి, గడ్డంమహెందర్, కావలి నారాయణ, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











## తెలంగాణ ప్రదాత తల్లి సోనియమ్మ

● ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి



సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రదాత, నాలుగున్నర కోట్ల ప్రజల తల్లి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ అని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన నివాసంలో సోనియాగాంధీ పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు తినిపించి సోనియామ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ గ్రామీణాభివృద్ధి జరిగితేనే దేశ అభ్యున్నతి జరుగుతుందని భావించి దేశ వ్యాప్తంగా వలసల నివారణ కోసం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రూపొందించి పల్లెల్లో వెలుగు నింపిన నాయకురాలని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరులో యువకుల బలిదానాలు, ఆత్మహత్యలను చూసి కన్న తల్లిలా చలించిపోయి అధికారం కోసం పాకులాడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశలను, అకాంక్షలను పునాదిగా మార్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం చేపట్టిన మాతృమూర్తి సోనియాగాంధీ అని ఆయన కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆమెకు బహుమతిగా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం



**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 9 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని టీటీడి కళ్యాణి మండపంలో శ్రీశ్రీనివాస కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ముందుగా మున్సిపల్ చైర్మన్ దంపతులు బియస్ కళావతి కేశవ్ చేతుల మీదుగా స్వామి వారికి మంగళవాయిద్యాల నడుమ స్నపన తిరుమంజనం అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామి వారి కళ్యాణం, హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందా స్వాములు,అయ్యప్ప స్వాములు, శివస్వాములు, ఆంజనేయ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని దూషించినందుకు రాచాలపై బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**వనపర్తి, డిసెంబర్9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని దూషించిన కాంగ్రెస్ నేత రాచాల యుగేందర్ గౌడ్, మరికొందరిపై శనివారం బిఆర్ఎస్ నాయకులు వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఎవరి అనుమతులు తీసుకోకుండా రాచాల యుగేందర్‌గౌడ్, మరి కొందరు చొరబడి అధికారులు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రభుత్వ వస్తువులు తీసుకువెళ్లారని పత్రికా ముఖంగా తెలిపారని అన్నారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రతిష్టకు భంగం కలిగించిన రాచాలపై విచారణ చేసి పోలీసులు కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పలస రమేశ్‌గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మున్సిపల్ కౌన్సిలర్లు బండారు కృష్ణ, మహేశ్, నాయకులు నిరంజన్, మహిళా నాయకురాలు మధులత, తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో స్టడీ మెటిరీయల్ పంపిణీ




స్టడీ మెటిరీయల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తిరూరల్, డిసెంబర్9 ప్రభాతవార్త:** క్లాస్‌మెట్ క్లబ్ అవిర్భావ దినోత్సవం సందర్భంగా క్లాస్‌మెట్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ గుండూర్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 36 మంది విద్యార్థులకు వార్షిక పరీక్షల స్టడీ మెటీరియల్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య అందిచినట్లు డివిజన్ అధ్యక్షులు బాదం రాఘవేందర్ తెలిపారు. దీనికి సహకరించిన దాత క్లాస్‌మెట్ క్లబ్ సభ్యులు చిదిరే రమేష్ కొడుకు పుట్టిన రోజు సందర్భంగా బహుకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు బాదం రాఘవేందర్, జిల్లా కార్యదర్శులు లక్ష్మి నరసింహారావు, శోభన్‌బాబు తదితరులు ఉన్నారు.

## శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి, డిసెంబరు9 ప్రభాతవార్త:** నందివడ్డెమాన్ గ్రామంలోని శనైశ్చర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనైశ్చర స్వామికి తిల, తైల అభిషేకాలు, శనిదోష నివారణకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నందీశ్వరాలయం ఆవరణలోని శనీశ్వర స్వామికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు నల్లని వస్త్రాలు ధరించి జిల్లెడు పూలు, నల్లని నువ్వులు, నల్లని వస్త్రం, నువ్వుల నూనెతో అభిషేకాలు నిర్వహించారు. నందీశ్వరాలయంలోని రుద్రేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, మహాగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమఠం విశ్వనాథశాస్త్రి, గవ్వమఠం శాంతికుమార్, ఉమ్మయ్య, ఆలయఅభివృద్ధి కమిటి చైర్మన్ గోపాల్‌రావు, వీరశేఖర్, ప్రభాకరాచారి ఉన్నారు.



నంది వడ్డెమాన్‌లోని శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు







**- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్9, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా మండల కేంద్రాల్లో కేక్ కట్ చేసి సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మిఠాయిలు పంచి పలుచోట్ల పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. వృద్ధులకు, దవాఖానల్లో క్షతగాత్రులకు పండ్లు పంపిణీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సోనియా జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా సోనియా గాంధీ గారి త్యాగాన్ని కొనియాడారు. ప్రధాన మంత్రి కావాల్సి వచ్చిన ఆమె పదవిని వదులుకొని మన్మోహన్‌కు అవకాశం ఇచ్చిన గొప్ప నాయకురాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. టీపీసీసీ నేతలు వినోద్‌కుమార్, ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు ఎన్‌పీవెంకటేశ్, మీడియాకన్వీనర్ బెనహర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్లలో:** జడ్చర్లలోని సత్యేశ్వర ఆశ్రమంలో 200మందికి అనాథ దివ్యాంగులకు అన్నదానం చేశారు. అనంతరం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు,సామాజిక వేత్త చిత్తనూరు ఈశ్వర్‌ను పెద్ది బాలకృష్ణ సన్మానించారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల టౌన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరిపారు.జడ్చర్ల సిగ్నల్ గడ్డ వద్ద ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ అంటూ నినాదాలు చేశారు.

**చిన్నచింతకుంట, డిసెంబరు9 ప్రభాతవార్త:** నూతన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్ర తల్లి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరెందర్‌రెడ్డి తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో కేకును కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. సోనియాగాంధి స్ఫూర్తి ప్రతి కార్యకర్తలో ఉండాలని ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలో సోనియాగాంధి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మహమూద్, యూత్ మండల అధ్యక్షులు ఎస్.వెంకటేష్, నాయకులు జిజి పౌల్, ఆత్మలింగం, జాకీర్, టీచర్ గోపాల్, ప్రతాప్, మంగ శ్రీనివాస్, వడ్డెమాన్ నాగరాజు, మోయిన్, గంజి రాజశేఖర్, మహాలక్ష్మి, సంసోన్, ఖాజామైనొద్దిన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, డిసెంబరు9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధి 77వ జన్మది వేడుకలు శనివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పోచమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ అందరికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖం గౌడ్, రత్లావత్ కృష్ణ, చింతగాళ శ్రీనివాసులు, సింగిల్‌విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, మేకల రామచంద్రయ్య, పాతుకుల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అదవిధంగా మండలంలోనివెల్టూరు గ్రామంలో సోనియా గాంధి జన్మదిన వేడుకలు స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగమయ్య, బూసిరాజు గణేష్, శ్రీశైలం, లింగమయ్యగౌడ్ పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 9 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని అంధుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ సరితమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంధుల పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్టింగ్ చేసి విద్యార్థులకు సరితమ్మ తినిపించి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

**వనపర్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా శనివారం వనపర్తి చేయూత వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు. ముందుగా వృద్ధులచే కేకు కట్ చేసి అన్నదానం చేశారు. ఈసందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, రాష్ట్ర మైనార్టీ నాయకులు అక్తర్, అనీష్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేశ్, మాజీ కౌన్సిలర్ ప్రేమలీల, రామ్‌రెడ్డి, రవి కిరణ్, ఎస్ఎల్ఎన్ రమేశ్, చంద్రపాల్ రెడ్డి, గాంధీ, గంధం లక్ష్మయ్య, చిట్టెమ్మ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**చిన్నంబావి, డిసెంబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకలు చిన్నంబావి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సతీమణి జూపల్లి సృజన, సోదరుడు జూపల్లి జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో సోనియాగాంధి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నం సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియమ్మ 77వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాగాంధికి గిఫ్ట్‌గా ఇచ్చారని ఆమె రుణం తీర్చుకున్నట్లుగా ప్రజలు భావించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమాల గడ్డ అని కొల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు చైతన్యం కలవారని ప్రజా ఆశీస్సులు జూపల్లి కృష్ణారావు లభించాయని ఆరోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధికి ప్రజలు బహుమతిగా ఇచ్చారని ప్రజా తెలంగాణను నిర్మించడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని వారన్నారు. ఈ జన్మదిన వేడుకలలో చిన్నంబావి మండల నాయకులు బీచుపల్లి యాదవ్, రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, రవిందర్‌గౌడ్, మాజీ జడ్పీటిసి కృష్ణప్రసాద్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి, డిసెంబరు 09 ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధి జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధి చిత్రపటం ముందు కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర కార్యదర్శి వాల్యా నాయక్, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి నజీర్, జిల్లా మైనార్టీ నాయకుడు ఖలీల్‌పాష, వెల్గొండ ఉపసర్పంచ్ పులిదండ నగేష్, గోవిందునాయక్, రాంచందర్‌నాయక్, జగ్గని రామకృష్ణ, భరద్వాజ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, నజీర్, ఎండి పాష పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ, డిసెంబరు 9 ప్రభాతవార్త:** మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు మండల పరిధిలోని ఉమ్మడి కేశవాపూర్ గ్రామ పంచాయతీలో గల రాజునాయక్ తండా గ్రామ పంచాయతీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం. రామునాయక్ ఆధ్వ ర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి, ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకల సందర్భంగా సోనియాగాంధికి, నూతన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన పర్ణికారెడ్డికి, పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డికి రామునాయక్ ఆధ్వర్యంలో తండావాసులు క్షీరా భిషేకం చేసి, సోనియాగాంధి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. సోనియాగాంధి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సోనియా గాంధి నేతృత్వంలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తాచాటి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో తండాపెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**అమరచింత డిసెంబర్9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ రుణం తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీర్చుకున్నారని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కేజీ మహేంద్రరెడ్డి అన్నారు. శనివారం అమరచింత పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఎఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారేంటీలలో రెండు పథకాలు అమలు చేశామని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని వారు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు అలాగే మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరుపున విజయం సాధించిన ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరికి సహకరించిన ప్రజలందరికి ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, పురం వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మహంకాళి విష్ణు, తిరుమలేష్, విష్ణు, హనుమంతు నాయక్, శ్యామ్, ఏక్ వెంకటేశ్వర్ రెడ్డి, జుబేర్ అహ్మద్, తౌఫిక్, మహమూద్, పేరంరాజు, విష్ణు యాదవ్, వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొత్తకోట డిసెంబర్9 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రంలో శనివారం రాష్ట్రమిచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన అమృతమూర్తి తెలంగాణ ప్రదాత తెలంగాణ తల్లి సోనియమ్మకు కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల తరుపన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోనియ గాంధీ పుట్టినరోజు సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీల అమలులో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం సంతోషించతగ్గ విషయమని నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నవాబ్‌పేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టి తెలంగాణ ప్రజలు ఆమె రుణం తీర్చుకున్నారని డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవిందర్‌రెడ్డి అన్నారు. శనివారం సోనియాగాంధి జన్మదినం సందర్భంగా నవాబ్‌పేట మండలంలో అంబేద్కర్ చిత్రపటానికి డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవిందర్‌రెడ్డి పూలమాల వేసి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులతో కలిసి కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బాలానగర్, డిసెంబరు 09 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కేక్ కట్‌చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలలో శనివారం రెండు పథకాలు అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు శంకర్‌నాయక్, భాస్కర్, రాజునాయ్, హతిరామ్, దశరథ్, హేమ్లా, అంబర్‌సింగ్, ఎన్ఎస్‌యుఐప్రెసిడెంట్ శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.



జడ్చర్ల సత్యేశ్వర ఆశ్రమంలో అన్నదానం



సిగ్నల్ గడ్డ వద్ద కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు







# ఆనందగిరిపై అయ్యప్ప శరణుఘోష

**బిజినేపల్లి, డిసెంబరు 09 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అనందగిరిపై వెలసిన అయ్యప్ప ఆలయంలో శనివారం అయ్యప్ప శరణు గోషతో ఓలలాడింది. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 108 కలశాలతో అయ్యప్పస్వామి వారికి అభిషేక కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలమధ్య నిర్వహించారు. గురుస్వాముల వేద మంత్రోచ్ఛరణల మధ్య అయ్యప్ప స్వాములు హరహర సుతన సుతన, స్వామియే శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్పస్వామి శరణు ఘోషతో ఆనందగిరి కొండ శరణు ఘోష పెట్టింది. పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షాధారులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. భార్గవశర్మ, తంత్రీకిట్టు గురుస్వాముల ఆధ్వర్యంలో ఏకశిలా పదునెట్టాంబడి మహా పడిపూజ నిర్వహించారు. మహాపడిపూజ అనంతరం గురుస్వాములు మాట్లాడుతూ శబరిమల సన్నిధానంలో ఉండే 18 మెట్లకు విశేష ప్రాధాన్యత ఉందని దుష్ట శక్తులను సంహరించడానికి అయ్యప్పస్వామి ఉపయోగించిన 18 ఆయుధాలుగా వీటిని పేర్కొన్నారు. స్వామి సన్నిధానంలో విగ్రహరూపం దాల్చకముందు ఆ ఆయుధాలను ఒక్కో మెట్టు వద్ద ఉంచారని చెప్పారు. స్వామి ఆలయానికి చేరుకోవాలంటే 18 కొండలను కూడా దాటాలని, ఆ 18 కొండలను ఈ 18 మెట్లు సూచిస్తాయని వివరించారు. 18 మెట్లు 18 పురాణాలను సూచిస్తాయని, రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదాల్లో 18 అధ్యాయాలు ఉన్నాయన్నారు. భగవద్గీతలోనూ 18 అధ్యాయాలు ఉన్నాయని, ఇలా 18 సంఖ్యకు అయ్యప్ప సన్నిధిలోని 18 మెట్లకు సంబంధం ఉందని పురాణాలు చెబుతున్నాయని, ఈ 18మెట్లను ఎవరైతే దాటుకుంటూ వెళ్తారో వారికి పుణ్యదర్శనం లభిస్తుందని వివరించారు. అయ్యప్పస్వామి ఎక్కడో ఉండరని, మాలాధారణ చేసిన ప్రతి వ్యక్తిలోనూ ఉంటారని చెప్పారు. మాలాధారణ చేసిన వ్యక్తిని తనభార్య కూడా అయ్యప్పగానే చూస్తుందని, తల్లిదండ్రులు సైతం కాళ్లకు నమస్కారం చేస్తారని తెలిపారు. అయ్యప్ప దీక్షాధారణ చేస్తే ఆవ్యక్తిలోనే అయ్యప్పను దర్శించు కుంటారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో అయ్యప్ప గురుస్వాములు, పులెం దర్‌రెడ్డి, శ్రీనివాసులు, తిరుపతయ్య, నరెందర్, అంజి, వెంకటయ్య, రాజు, శంకర్, గుబ్బరవి, కత్తె అంజి, అయ్యప్ప సేవాసమితిసభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



108 కలశాలకు పూజలు నిర్వహిస్తున్న గురుస్వాములు

# 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తాం

▶▶ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ ▶▶ అట్టహాసంగా మహాలక్ష్మి పథకం ప్రారంభం...

**కల్వకుర్తి, డిసెంబర్ 09 ప్రభాతవార్త:** అమరవీరుల త్యాగాలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన 6 గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. కల్వకుర్తి ఆర్టీసీ డిపో లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య సేవలను శనివారం కల్వకుర్తిలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఠాకూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన 6 గ్యారెంటీల్లో రెండు అమలు చేశారని, అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాలన్నారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి ఈ పథకం ద్వారా వీలు కలుగుతుందని, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్, ఏజాస్, నాయకులు రాహుల్, ఖదీర్, డిపో మేనేజర్ శ్రీకాంత్, వైద్యురాలు స్వర్ణలత, మహిళా ఆర్టీసీ కార్మికులు, ఆర్టీసీ సిబ్బంది జగదీశ్వర్, శ్రీను తదితరులు ఉన్నారు.



జెండా ఊపి మహిళలకు ఉచిత బస్సుప్రయాణాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## ఆటో బోల్తాపడి పలువురికి గాయాలు



నడింపల్లి సమీపంలో అదుపు తప్పి బోల్తాపడిన ఆటో

**ఉప్పునుంతల, డిసెంబరు 09 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామానికి చెందిన పలువురు టిఎస్ 09 యుడి నంబర్ గల మిని ఆటోలో శనివారం ఉదయ వెల్టూరు నుంచి అచ్చంపేటకు వెళ్తుండగా అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామం వద్ద అదుపుతప్పి బోల్తాపడడంతో పలువురికి గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా అచ్చంపేట ఆసుపత్రికి తరలించారు.

## వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**బిజినేపల్లి, డిసెంబరు 09 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలను, రైతులను సద్వినియోగం చేసుకోవాలని కెవికె కో ఆర్డినేటర్ డా. టి. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పాలెం కెవికెలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రధానమంత్రి నరెంద్రమోడీ వివిధ ప్రాంతాల రైతులతో ఒకేసారి ఆన్‌లైన్‌లో చర్చాగోష్టిలో మాట్లాడారు. కెవికెలో ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంబంధ పథకాలపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని కేంద్ర ప్రభుత్వానికి వివరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి అన్నదాలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా. ఆదిశంకర్, రామకృష్ణ, ప్రవీణ్, రైతులు ఉన్నారు.



# ఒకే ఒక్కడు..

## ఇద్దరు జనార్ధన్‌లను ఓడించిన రాజేద్రుడు



సీఎం, డిప్యూటీ సీఎంల కామెంట్స్‌కు సంతోషంగా స్మైల్ ఇస్తున్న రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 09 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూలులో మర్రి జనార్ధన్‌రెడ్డిని ఓడించిన రాజేష్ అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పగా... కాదు ఇద్దరు (కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాగం) జనార్ధన్‌రెడ్డిలను ఓడించిన యోధుడు రాజేష్ అంటూ రెండు వేళ్లను సీఎం చూపిస్తున్న ఈ దృశ్యం అసెంబ్లీలో శనివారం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా చోటు చేసుకుంది. సీఎం.., డిప్యూటీ సీఎంల కామెంట్స్‌కు సంతోషంగా స్మైల్ ఇచ్చిన జాయింట్ కిల్లర్! రాజేష్‌రెడ్డి.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా చంద్రశేఖర్

**చిన్నంబావి, డిసెంబరు9 ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి బొల్లు చంద్రశేఖర్ యాదవ్‌ను వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి వీపనగండ్ల మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా రెండవసారి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించి తనకు పార్టీ బాధ్యతలు అప్పగించడం జరిగిందని పార్టీకోసం అహర్నిశలు కృషి చేస్తారని అన్నారు. తాను గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరిగిందని కాంగ్రెస్ అధిష్టానం తనను గుర్తించి రెండవసారి చిన్నంబావి మండల అధ్యక్షులుగా నియమించడం తనపై ఉన్న నమ్మకానికి వమ్ము చేయనని అన్నారు. ఈ నియామకానికి సహకరించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి, మాజీ మంత్రి చిన్నారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉచితం పట్ల సర్వత్రా హర్షం

### -కాంగ్రెస్ మహిళా సంక్షేమ పార్టని పలువురి కితాబు..



ఆర్టీసీ బస్సులో మహిలక్ష్మి ఉచిత ప్రయాణ టికెట్లను చూపిస్తున్న మహిళలు

**భూత్పూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమ పార్టీగా తీర్చిదిద్ది, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హామి ఇచ్చారు. తమ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణలో ఆరు గ్యారంటీలను ప్రకటించారు. అనుకున్నట్లు కాంగ్రెస్ తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టింది. ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర రెండో సీఎంగా క్రిందటి గురువారం పదవీ బాధ్యతలు చేపటారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రమాణ స్వీకారం చేపట్టిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అంచలంచెలుగా అమలు చేస్తున్నారు. తొలుత మహిళలు, బాలికలు రాష్ట్రంలో ఎక్కడైన ఉచితంగా ప్రయాణించే ఫైల్‌పై తొలి సంతకం చేసి మాట నిలబెట్టుకున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రు.5లక్షల నుంచి రు.10లక్షల వరకు పెంచుతూ జీఓ జారీ చేశారు. ఇంకా మహిళా సంక్షేమాన్ని కాంక్షిస్తూ నలభై ఏళ్లు పైబడిన మహిళామణులకు నెల నెలా రు.4వేల మహాలక్ష్మి ఫించన్ ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించే వీలుగా మహిళలకు అవకాశం కల్పించినందున మహిళలతో పాటు పాఠశాల, కళాశాలల బాలికల్లో సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది.

**మహిళలు సీఎం రేవంత్‌కు రుణపడి ఉంటారు..**

**-కాడ్లూర్ చాముండేశ్వరి, ప్రైవేట్ ఉపాధ్యాయురాలు, బీసీ కాలనీ, భూత్పూర్**

ఆర్టీసీ సిటి, ఎక్స్‌ప్రెస్, మెట్రో సర్వీస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చన్న వార్త తనకు ఎంతో సంతోషాన్ని కల్గించిందని, సీఎం రేవంత్‌రెడ్డికి మహిళలు ఎంతో రుణపడి ఉంటారని, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం వల్ల ఎందరో మధ్యతరగతి, నిరుపేద మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భూత్పూర్ బీసీ కాలనీకి చెందిన గృహిణి కాడ్లూర్ చాముండేశ్వరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళా సంక్షేమ ప్రభుత్వమని పేర్కొనవచ్చని తన ఆనందం వ్యక్తం చేశారు.

**ఉచితంతో మహిళలకు ఆదా..**

**-గీత, ఉపాధ్యాయురాలు, రాజీవ్ స్వగృహ, అమిస్తాపూర్-భూత్పూర్**

సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ప్రకటించిన ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు ఎంతో ఆదా కల్గుతుందని రాజీవ్ స్వగృహకు చెందిన గీత పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీలకే తమ జీతంలో ఐదో వంతు ఖర్చయ్యేదని, ప్రస్తుతం సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి మహిళల సంక్షేమం కోరి ఉచిత ప్రయాణ జీఓజారీ మహిళలకు ఎంతోఉపకరిస్తుందని గీత అభిప్రాయపడ్డారు. సమాజంలోని అన్ని వర్గాల మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ఎంతో ప్రయోజనకారి అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

**విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరం..**

**-సృష్టి హీరేమత్, విద్యార్థిని, బీసీ కాలనీ, భూత్పూర్**

ప్రతీనెల పాస్ కోసం ఆర్టీసీ డిపోల వద్ద క్యూలో నిలుచుండే బాధను సీఎం రేవంత్‌రెడ్డి తప్పించారు. విద్యార్థినులకు సీఎం రేవంత్ ఎంతో మేలు చేశారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం వల్ల రోజు చార్జీలు పెట్టే పనేలేదు. పాసులు తీసే అవసరమే లేదు. విద్యార్థినులంతా సీఎం రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్నారు. చదువుకునే విద్యార్థినులకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపకరిస్తుందని చెప్పకతప్పదు.

**యువతులకు వ్యయభారం సీఎం తగ్గించారు..**

**-కోమల్ పాల్, ఇందిరానగర్ కాలనీ, భూత్పూర్**

యువతులు పట్టణానికి వెళ్లి షాపింగ్ చేసుకోవాలంటే అమ్మనాన్నలను ఖర్చులు అడిగే పనిలేకుండా సీఎం రేవంత్‌రెడ్డి యువతులకు ఎంతో మేలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ప్రయాణించేందుకు అనుమతినివ్వడంతో అమ్మానాన్నలతో కలిసి ఎక్కడికైనా ప్రయాణించే విధంగా చర్యలు చేపట్టడడం హర్షింపతగ్గ అంశం.

# మహాలక్ష్మి చేయూత పథకాలను ప్రారంభించాలి

**ఏర్పాట్లు పూర్తి చేయండి**

**టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశం**



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు09 ప్రభాతవార్త :** మహాలక్ష్మి చేయూత పథకాలను ఈనెల 10న ఆయా నియోజకవర్గాలలో శాసనసభ్యుల ద్వారా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రారంభంచిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణ సౌకర్యం పథకం, అదేవిధంగా చేయూతలో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల ఉచిత వైద్య ఆరోగ్యసేవల పథకాలను ప్రారంభించిన తర్వాత జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన సాయంత్రం సంబంధిత శాఖల అధికారులతో ఈ రెండు పథకాలపై టెలికాన్ఫరెన్స్ అసెంబ్లీలో శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైదరాబాద్‌లోనే ఉండిపోయినందున ఆదివారం జిల్లాలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ రెండు పథకాలను శాసనసభ్యుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ రెండు గ్యారంటీల ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులను, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని చెప్పారు. ఇందుకుగాను మహబూబ్‌నగర్‌లో ఆర్డీఓ అనిల్‌కుమార్, జడ్చర్లలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, దేవరకద్రలో డిఆర్‌డిఓ యాదయ్యలు కార్యక్రమానికి ఇంఛార్జి బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. అలాగే ఆర్టీసి రీజినల్ మేనేజర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు ఈ రెండు పథకాలకు సంబంధించి శాసనసభ్యుల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఎక్కువ మంది మహిళలు ఆర్టీసి బస్సులలో ప్రయాణం చేసేందుకు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కువ బస్సులు ఏర్పాటు చేయాలని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గోడపత్రిక ఆవిష్కరణతో పాటు, అవసరమైన ఫ్లెక్సీలు ఇతర ఏర్పాట్లను చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. బస్సులకు అవసరమైన డెకరేషన్ చేయాలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. రానున్న పది రోజుల వరకు మహిళలు ఏదేని గుర్తింపు కార్డులు చూపించాలని బలవంతపెట్టవద్దని, మరోసారి ప్రయాణం చేసినప్పుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డుతో ప్రయాణం చేయాలని కండక్టర్ల ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి మహిళల ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణంపై విస్తృత ప్రచారంలో భాగంగా ప్రభుత్వం ద్వారా వచ్చిన స్టిక్కర్లను బస్సులకు అతికించడమే కాకుండా, అందరికి తెలిసేలా ప్రదర్శించాలని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల అదనపు ఇంఛార్జి కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య, ఆర్టీసి జనరల్ మేనేజర్ శ్రీదేవి, ఆర్డీఓ దుర్గా ప్రమీల, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. కృష్ణ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. స్వప్న హాజరయ్యారు.

# మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం

## కాంగ్రెస్ నాయకురాలు జూపల్లి సృజన



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



బస్సులో ప్రయాణిస్తున్న మంత్రి సతీమణి జూపల్లి సృజన

**కొల్లాపూర్, డిసెంబరు 09 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని అనతి కాలంలోనే అమలుకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు సతీమణి జూపల్లి సృజన అన్నారు. శనివారం చిన్నంబాయి మండల కేంద్రంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఆమె ఆర్టీసి బస్సులో చిన్నంబావి నుండి కొల్లాపూర్ వరకు ప్రయాణించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన గొప్ప పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అలాగే కొల్లాపూర్ పట్టణంలో ఆర్టీసి డిఎం మున్సిపల్ కౌన్సిలర్లు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించి కొల్లాపూర్ నుండి సింగోటం వరకు ప్రయాణించి లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్నారు. తెలంగాణ ఎన్నికల్లో ఇచ్చిన హామీ గ్యారంటీలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి పేదవారికి ఆసుపత్రిలో చికిత్స పొందుటకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల భీమాపథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రదాత తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని పట్టణ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఈ డిపో మేనేజర్ బాలసరస్వతి, పట్టణ కౌన్సిలర్లు, మహిళలు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగినేని జగదీశ్వరుడు, నరసింహారావు, పసుపుల నరసింహ, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 09 ప్రభాతవార్త :** మక్తల్ ఆర్టీసి బస్టాండ్‌లో ఉచితంగా మహిళలు బస్సులో ప్రయాణించే పథకాన్ని శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్‌కుమార్ గుప్త ప్రారంభించారు. మక్తల్ నుండి భగవాన్‌పల్లి గ్రామానికి మహిళలను బస్సులో కూర్చోబెట్టి ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క మహిళకు తెలంగాణలో ఎక్కడి నుండి ఎక్కడికైనా మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా బస్సులో ప్రయాణించవచ్చని నారాయణపేట డిపో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ రామలక్ష్మమ్మ, కంట్రోలర్ ప్రభాకర్ అన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాయప్ప, రహీంపటేల్, గొల్లపల్లి నారాయణ, మందుల నరెందర్, ఆర్టీసి బస్సును పూలతో అలంకరించి సోనియాగాంధి చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తారని, వయస్సుతో భేదం లేకుండా ప్రతి ఒక్కమహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి పది లక్షల ఆరోగ్యశ్రీ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు






**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 9 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం పట్టణంలో జిల్లా పరిషత్‌చైర్ పర్సన్ సరితమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా పట్టణంలోని రాజీవ్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన వేడుకలో సోనియాగాంధీ చిత్రపటాన్ని క్షీరాభిషేకం చేసి, కేకు కట్టింగ్ చేసి సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరితమ్మ మాట్లఆడుతూ దేశంలో ప్రధాని గా అవకాశం వచ్చిన త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని, పేదవాడు మూడుపూటలా భోజనం చేయాలని, వందరోజుల పని తీసుకోచ్చిన తల్లి , ప్రశ్నించేతత్వం బతికి ఉండాలని సమాచార హక్కు, చట్టం ఇచ్చిన గొప్ప మహోన్నత వ్యక్తి, 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహనీయురాలు సోనియాగాంధీకి జన్మదిన పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుపేదలకు 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభించడం ప్రజల మనసులో గుర్తుండిపోతుందని సరితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిచైర్ పర్సన్ బండారి భాస్కర్, గంజిపేట్ శంకర్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎఇషాక్, నల్లారెడ్డి, వాకిటి సంజీవులు, డిటిడిసి నరసింహులు, నాగేంద్ర యాదవ్, ఎల్లప్ప, భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, షఫీవుల్లా, మాల శ్రీనివాసులు, జగదీశ్, జమ్మిచేడు, సురేశ్, ఆనంద్, తిమోతి, రాము, ధరూర్ శ్రీకాంత్‌రెడ్డి, పూడురు ఈశ్వర్, బోయ శ్రీను, తాన్య నాయక్, నాగ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధా ని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు పలువురు నేతలతో కలిసి చేపట్టి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో అభినందనీ యమని, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.10లక్షల ఆరోగ్య భీమా, మహిళలకు ఉచిత ప్రయాణ హామీలను ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం అందడంతో సమన్యాయం చేకూరుతుందన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డికిఅభినందనలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో రోగు లకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్టవెంకటయ్య గౌడ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, నాయ కులు హామీద్, శ్రీనివాస్‌యాదవ్, పుల్లయ్య, శంకర్‌నాయక్, కృష్ణముదిరాజ్, కాడూరాం, పోలేరాజు, రామస్వామి, గోపాల్‌నాయక్, నారాయణనాయక్, గుడ్డటి నారాయణ, పురుషోత్తంచారి, ఎర్రశ్రీను, సమీర్ అహ్మెద్ షేక్, భరత్‌గౌడ్, లింగం, మల్లేష్ ముదిరాజ్ ఉన్నారు.

**దేవరకద్ర, డిసెంబరు9 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం అచలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాతబస్టాండు వద్ద ఆ పార్టీ నాయకులు కేక్‌కట్‌చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఆసుపత్రిలో రోగులకుపండ్లను పంచి పెట్టారు. పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. పార్టీనాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నా రు. స్థానిక కొత్త బస్టాండు వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడ సోనియాగాంధీ జయంతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కౌకుంట్ల మండల కేంద్రంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కేక్‌కట్‌చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ, డిసెంబరు 9 ప్రభాతవార్త:** మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు మండల పరిధిలోని ఉమ్మడి కేశవాపూర్ గ్రామ పంచాయతీలో గల రాజునాయక్ తండా గ్రామ పంచా యతీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం. రామునాయక్ ఆధ్వ ర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి, ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకల సందర్భంగా సోనియాగాంధికి, నూతన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన పర్ణికారెడ్డికి, పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డికి రామునాయక్ ఆధ్వర్యంలో తండావాసులు క్షీరా భిషేకం చేసి, సోనియాగాంధి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. సోనియాగాంధి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సోనియా గాంధి నేతృత్వంలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తాచాటి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమం లో తండాపెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**అమరచింత డిసెంబర్9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఏఐసీసీ అగ్ర నాయ కురాలు సోనియాగాంధీ రుణం తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీర్చుకున్నారని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేంద్రరెడ్డి అన్నారు. శనివారం అమరచింత పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఎఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరు పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారేంటీలలో రెండు పథకాలు అమలు చేశామని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ప్రతిపక్ష పార్టీ లు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని వారు కోరారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు అలాగే మఖ్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరుపున విజయం సాధించిన ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరికి సహకరించిన ప్రజలందరికి ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, పురం వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మహంకాళి విష్ణు, తిరుమలేష్, విష్ణు, హనుమంతు నాయక్, శ్యామ్, ఏక్ వెంకటేశ్వర్ రెడ్డి, జుబేర్ అహ్మద్, తౌఫిక్, పేరంరాజు, విష్ణు యాదవ్, వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



